

# నవభూమి

## నిజామాబాద్

అనుబంధం

06 మే,2025 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### నా చిరకాల కోరిక

# ప్రాణహిత చేవెళ్ల



**కామారెడ్డి -నవభూమి:** నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల (కాళేశ్వరం ) నా చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తానని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రాణహిత చేవెళ్ల ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో శనివారం సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన తర్వాతే నేను కన్నుమూస్తానని అన్నారు. రూ.23 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, వెంటనే నిధులు మంజూరు చేసిన ఫైనాన్స్ మినిస్టర్ బట్టి విక్రమార్కలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను కాళేశ్వరంగా మార్చి దాన్ని పూర్తిగానే రద్దు చేయాలని కుట్ర పన్నిందన్నారు. దాన్ని లిఫ్ట్ ఇరిగేషన్ గా మార్చింది. దీని ద్వారా పేద రైతుల 3.5 టిఎంసి నీటి పరిధితో వందల ఎకరాల భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.10 కోట్లు కూడా మంజూరు చేయలేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరిగి పాత డిజైన్ ప్రకారమే ముందుకు వెళుతున్నము. దీని ద్వారా 2.8 టిఎంసి సాగునీరు అందుతుందన్నారు. పాత డిజైన్ ప్రకారం రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. ప్రాణహిత చేవెళ్ల ,(కాళేశ్వరం) పనులు భూ సేకరణ ఇతరత్రా ఇబ్బందులను త్వరగా సమీక్షించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 80 శాతం వరకు నష్టపరిహారం అందించడం జరిగిందనీ, మొత్తం కేటాయించిన రూ.23 కోట్ల 15 లక్షల తో 100 శాతం నష్టపరిహారం అందించి పదిహేను రోజుల్లోపు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. దీంతో కామారెడ్డి నియోజకవర్గానికి 80 వేల ఎకరాలు, బాన్సువాడకు పదివేల ఎకరాలు, ఎల్లారెడ్డి కి 30 వేల ఎకరాలు, మెదక్ జిల్లా రామాయంపేటకు 12 వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తాం.కాంగ్రెస్ హయాంలోనే పూర్తి చేసి చూపిస్తాను: అలాగే గోదావరి జలాలు పూర్తిస్థాయిలో పైప్ లైన్లు మరమ్మతు చేసి కొత్త పైప్లైన్ వేసి 20 సంవత్సరాల వరకు తాగునీటి కొరత రాకుండా చూస్తామని, వేసవికాలం వస్తున్నందున నీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో, మునిసిపాలిటీల్లో ప్రజాప్రతినిధుల పదవి కాలం పూర్తి అవడంతో గ్రామాల్లో ప్రజాప్రతినిధులైన, అధికారులైన ఇప్పుడు మీరే గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా పై అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలనీ అధికారులకు సూచించారు. విధుల్లో అలసత్వం వహించి ప్రజలకు అందుబాటులో ఉండకుంటే వారిపై చర్యలు ఉంటాయన్నారు.మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతూ.. అమృత్ కాల్ పథకంలో రూ.93 కోట్లతో తాగునీటి పనులు సమీక్ష జరపగా (గోదావరి జలాలు) 104 కిలోమీటర్ల నుండి రెండో పైపులైన్ పనులు ఇప్పటివరకు 24 కిలోమీటర్ల వరకు పూర్తయ్యాయి. మరో రెండు నెలల్లో రెండో లైను పూర్తవుతుందన్నారు. ఫారెస్ట్ పర్మిషన్లు ఇబ్బంది ఉంటే వెంటనే పై అధికారులతో మాట్లాడి పర్మిషన్లు వారంలో వచ్చేలా చూస్తామన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా 7200 ఉచిత నల్ల కలెక్షన్లు కొత్తవి ఇస్తున్నామన్నారు. ఈ వారంలో నల్ల కలెక్షన్ల పనులు మొదలవుతాయన్నారు. స్లమ్ ఏరియాలలో ఎక్కువ కలెక్షన్లు ఇచ్చే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని గ్రామాలతో కలిపి 11 ఎం ఎల్ డి నీరు అవసరం ఉండగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి 6 ఎం ఎల్ డి , బుగ్ర మత్తడి నుండి 1ఎం ఎల్ డి , పెద్ద చెరువు నుండి 2.5 ఎం ఎల్ డి నీరు వస్తున్నాయన్నారు. రెండవ లైన్ పూర్తి అయితే ఎలాంటి నీటి సమస్యలు ఉండవు అన్నారు.మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ .. వేసవి కాలం పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారులు ప్రత్యేక చర్య తీసుకుని ప్రతి ఒక్కరికి నీరు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, ఆర్డిఓ వీణ, కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు, బిబిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థిని కృతిని

# అభినందించిన జడ్జి




**కంఠేశ్వర్-నవభూమి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటవరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవీఎన్ భరత లక్ష్మి ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ స్టేట్ బెస్ట్ మార్కు 596/600 సాధించిన ఎస్. కృతిని శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా క్కు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి మార్కులు తెచ్చుకొని వారి తల్లిదండ్రులకే కాకుండా జిల్లాకు, రాష్ట్రానికి కూడా కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిందని కొనియాడారు .ఇంతటి కృషికి కారకులైన కే. ఓ. ఎస్ యాజమాన్యాన్ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి మాట్లాడుతూ.. కే .ఓ .ఎస్ లో ఉన్నటువంటి ఐఐటి మెడికల్ ఫౌండేషన్ ఎంతో చక్కగా ప్రణాళిక బద్ధంగా శిక్షణ ఇవ్వడం వల్ల, ఎంతటి హార్డ్ క్వశ్చన్ అయినా నేను సులువుగా రాయగలిగాను. అందుకే ఇంతటి మార్కులు వచ్చాయి. ఎలాంటి ఒత్తిడి లేకుండా నేను టెన్త్ ఎగ్జామ్స్ రాశానని, దానికి కారణం కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ నాకు ఎంతగానో దోహదపడింది అని విద్యార్థిని కృతి తెలియజేసింది. కే. ఓ. ఎస్ డైరెక్టర్ సిహెచ్. రామోజీరావు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ప్రతిభను గుర్తించే విధంగా విద్యా ప్రణాళికలు కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ లో ఉంటాయని, ఇవన్నీ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ.. కే ఓ ఎస్ లో చేర్పించిన నాటినుండి స్కూల్ కరికులం ద్వారా ఎప్పటికప్పుడు వచ్చిన ప్రాబ్లమ్స్ సాల్వ్ చేసుకుంటూ ఉపాధ్యాయులు మరియు డైరెక్టర్లు ఇచ్చినటువంటి ప్రణాళికల్ని తూచా తప్పకుండా పాటిస్తూ పాప ప్రిపేర్ అయ్యేది. మేము ఇద్దరం డాక్టర్స్ అవడం వల్ల పాపతో ఎక్కువగా టైం స్పెండ్ చేసే వాళ్ళం కాదు. అయినప్పటికీ కె ఓ ఎస్ విద్యా ప్రణాళికలు మా పాపకి ఎంతో దోహదపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భాస్కర రావు, వివిధ జ్యుడిషరీ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# వీడీసీలను రద్దు చేయాలి..




2

# 15న పోచంపల్లికి రానున్న మిస్ వరల్డ్ 2025 పోటీదారులు



2

## నస్రుల్లాబాద్‌లో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**బీర్కూర్, -నవభూమి:** బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వేసవి శిక్షణ శిబిరాన్ని ఇన్‌ఛార్జి ఎంఈఓ వెంకన్న ప్రారంభించారు. ఈ శిబిరంలో అథ్లెటిక్స్, వాలీబాల్, చెస్, డిస్క్ తో తదితర క్రీడా పోటీల తో పాటు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ శిబిరం 15 రోజులపాటు కొనసాగుతుందని ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు శిక్షణ తరగతులు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. కావున విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీ ప్రసాద్, మాజీ ఎంపీపీ రఘు, మేకల విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కొడపగల్ మండలంలో సమ్మర్ క్యాంప్



**పెద్ద కొడపగల్, -నవభూమి:** పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుండి 15 వరకు ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుండి 11:40గంటల వరకు ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో స్పోకెన్ ఇంగ్లీష్, కరాటే, యోగాలను ఉచితంగా 13 ఏళ్లలోపు బాల బాలికలకు శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణకు కోర్సు డైరెక్టర్ గా ప్రధానోపాధ్యాయురాలు కమల, శిక్షకులుగా శివప్రసాద్, సాయిలు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. వేసవి శిక్షణకు మండలంలోని ఏ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులైన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అతను పద్యాలు కమల, శివప్రసాద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగ అరెస్ట్ ..



**కంఠేశ్వర్ -నవభూమి:** నగరంలోని 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్హెచ్ఓ రఘుపతి సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెలితే.. 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కవిత కాంప్లెక్స్ లో పార్కింగ్ చేసిన వాహనాన్ని ఎత్తుకెళ్లారని పోలీస్ స్టేషన్లో షేక్ కరీం ముద్దిన్ ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా తన ఫాసినో స్కూటీ నంబర్ టీఎస్16 ఈ కే 2626 బండిని మే రెండో తేదీన మధ్యాహ్నం ఒంటిగంటకు పార్కు చేసి కవిత కాంప్లెక్స్ లో వెళ్లి పని ముగించుకొని 15 నిమిషాల తర్వాత వచ్చి చూసే సరికి స్కూటీ కనిపించలేదు. నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఆ స్కూటీపై వెళుతున్న వ్యక్తిని విచారించగా.. డిచ్పల్లి మండలం గన్ పూర్ గ్రామానికి చెందిన చౌహాన్ అర్జున్ దొంగతనానికి పాల్పడట్లు తెలిసింది. ఈ వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచామని పోలీసులు తెలిపారు. నిందితుడికి కోర్టు రిమాండ్ విధించిందని ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు.

# కాంగ్రెస్‌వి ఓటు బ్యాంకు రాజకీయాలు



**నిజామాబాద్-నవభూమి:** కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ (%వీ ఇష్టుతీఘ్యుజూబతీఅ చాతీజఅఅం%) సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటేనని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలు ఒకే కంపెనీకి చెందిన డైరెక్టర్లలాంటి వారని విమర్శలు చేశారు. ఇవాళ(సోమవారం) జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్‌లో పసుపు పరిశ్రమను ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవింద్ మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు కేంద్రంప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.రైతులు సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు ఇస్తామని ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. దేశంలోనే నిజామాబాద్ ప్రాంతంలో ప్రగతిశీల రైతులు ఉన్నారని అన్నారు. ప్రతి పంటపై అవగాహన కలిగి ఉన్నారని చెప్పారు. కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఏర్పడే పరిశ్రమలకు ఇందూరు ప్రాంతం ఎంతో అనుకూలమని తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు లక్ష కోట్ల నిధులు మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణలో ఉన్న పాకిస్తానీయులను వెంటనే పంపించి వేయాలని ప్రభుత్వాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారు.బోధన్ రోహింగ్యాలకు అడ్డాగా మారిందని ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మనదేశానికి జగద్గురువు అని అభివర్ణించారు. వచ్చే 2029 ఎన్నికల్లో ఇందూరు సెగ్మెంట్‌లో బీజేపీకి 70 శాతం ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఏనాడైనా ముస్లింలు బీజేపీకి ఓట్లు వేస్తారా అని ప్రశ్నించారు. హిందూ ప్రాణాలకు లెక్కలేదని చెప్పారు. తెలంగాణలో పాకిస్తానీయులు ఒక్కరూ కూడా ఉండవద్దని అన్నారు. హిందూ రాష్ట్ర స్థాపనకు ఇందూరు నుంచే పునాది పడుతోందని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

# వీడీసీలను రద్దు చేయాలి..




**కంఠేశ్వర్ -నవభూమి:** తాళ్ల రాంపూర్ గౌడ గీత కుటుంబాల బహిష్కరణ, ఈతవనం దగ్ధం, మహిళ గౌడ ఆలయ అవమానం మరవకముందే గ్రామాలలో వీడీసీల బెదిరింపులు ఆగకపోవడం విచారకరమని, వీడీసీల ఆగడాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ప్రభుత్వం చూపడం బాధాకరమని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కోయేడి నరసింహులు గౌడ్ విచారణ వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం నగరంలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వీడిసిలను నిషేధించాలని, వారి ఆగడాలను అరికట్టాలని బహుజన, వృత్తి, ప్రజా సంఘాలు అన్నీ కలిసి ఉద్యమాలు పోరాటాలు చేసినా.. వీడిసిల ఆగడాలు మాత్రం ఇంకా పెరుగుతూనే ఉన్నాయని అన్నారు. తాళ్ళరాంపూర్ సంఘటన అనంతరం చెంగల్ కల్దుర్కి తగ్గెల్లి తదితర మండలాల్లో వేలాది ఈత వనాలను దగ్ధం చేయడం అలాగే అంకాపూర్, కోటా ఆర్మూర్ గంగాసాగర్, మాక్లూరు బోర్గాంల లో వీడీసీ ల బహిష్కరణలు, బెదిరింపులు మాత్రం ఆగడం లేదు. గీతా కార్మికులకు జీవనాధారమైన ఈతవానల దహనంతో జీవనోపాధిని కోల్పోయి తల్లాడిల్లుతున్న గీతన్నలు ఒక దిక్కు, స్వాతంత్రం సిద్ధించి ఇన్ని సంవత్సరాలైనా సాంఘిక దురాచారాలైన బహిష్కరణల పర్వం పెత్తందార్ల పోకడలు వీడీసీల రూపంలు మరో ప్రక్క కొనసాగడం, వీటి పట్ల పోలీస్ వ్యవస్థ ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో బడుగు బలహీన, దళిత వృత్తి దారులు బానిస వ్యవస్థలో ఉన్నామనిపిస్తుంది అని కోయేడి నర్సింహులు గౌడ్ అన్నారు. కుల, బీసి, వృత్తి దళిత గిరిజన సంఘాలాన్ని కలసి ఈ సమస్యలపై ఏసీపీ, జిల్లా కలెక్టర్, ఆర్డీఓకు, అలాగే రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లిన వీడిసి ఆగడాలు ఆగడం లేదు. ఇప్పటికైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, దగ్ధమైన ఈతవనాలకు నష్టపరిహారం ఇవ్వాలని చట్టావ్యారేక ఆగడాలకు పాల్పాడే విడిసిలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో కల్లు గీత కార్మిక సంఘము జిల్లా నాయకులు శ్రీరాంగౌడ్, శేఖర్ గౌడ్, కిషన్ గౌడ్, తాళ్ళ శ్రీనివాసగౌడ్ లు పాల్గొన్నారు.

### 15న పోచంపల్లికి రానున్న

# మిస్ వరల్డ్ 2025 పోటీదారులు

**కామారెడ్డి -నవభూమి:** ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలో భాగస్వాములు అవుతున్న మిస్ వరల్డ్ - 2025 గ్రూప్ - 2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇకపై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో "ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామం"గా గుర్తించింది. ఇది చేతిపనులు, సంస్కృతి , వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టై %-% అండ్ %-% డై ప్రక్రియను అనుభవిస్తారు. నిష్ణాతులైన నేత కార్మికులతో సంభాషిస్తారు. హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని చూస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత, సామాజిక-సాంస్కృతిక వారసత్వం యొక్క అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది. మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున, ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ యొక్క గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి యొక్క శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ, సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల యొక్క శక్తివంతమైన వేడుకగా మారుతుంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉంటుంది. చేనేత వారసత్వాన్ని , మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియజేస్తుందనీ హైదరాబాద్ నుంచి ఐఎన్పిఆర్ స్పెషల్ కమిషనర్ ఈ ప్రకటనను జారీ చేశారు.



# పాకిస్తాన్ పౌరులను ఈ దేశం నుండి వెళ్లగొట్టాలని సీపీకి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యేలు



**వినాయక్ నగర్, -నవభూమి:** పహల్ గాం లో హిందువుల పైన జరిగిన ఉగ్రవాదా చర్య తరువాత దేశ అంతర్గత శాంతి భద్రతలో భాగంగా పాకిస్థాన్ పౌరులు భారతదేశంను విడిచి పోవాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా అమలు చేయాలని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పాకిస్థాన్ పౌరసత్వం ఉన్న వ్యక్తులను వెళ్లగొట్టాలని అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పాకిస్తాన్ పౌరసత్వం చెల్లుబాటు కాని వీసాలతో నివసించే వారిని గుర్తించి వారిని బహిష్కరించాలని సీపీకి సూచించారు. గతంలో నిజామాబాద్లో పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వ్యక్తులు పట్టుపడ్డ సందర్భాన్ని గుర్తు చేస్తూ అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేసి వారిని గుర్తించాలని అన్నారు. నగర అంతర్గత శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షం పాలిత రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. దీని మూలాన ఉగ్రవాదాన్ని పెంచి పోషించినట్లే అవుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ఈ దేశ పౌరులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

**శక్కర్ నగర్ -నవభూమి:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని బోధన్ ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ సూచించారు. బోధన్ పట్టణంలోని ఆర్టీసీ డిపోకు వెళ్లే రహదారి పక్కన ఆయన సిబ్బందితో కలిసి పలు రకాల మొక్కలను సోమవారం నాటారు. వేసవికాలంలో సేద తీర్చుకునేందుకు మొక్కలు పెద్దవిగా మారి ఎంతో ఆసరాగా మారుతాయని అన్నారు. ప్రజలు తమకు చెందిన ఖాళీ స్థలాలతో పాటు, పరిసర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా నాటిన ప్రతీ ఒక్క ఎదిగేంతవరకు బాధ్యత వహించాలని ఆయన సూచించారు. బోధన్ పట్టణంలో పలుచోట్ల ఖాళీ ప్రదేశాలు ఉన్నాయని, ఈ ప్రదేశాల్లో యువత తో పాటు ఆసక్తి కలిగిన ప్రజలు విరివిగా మొక్కలు నాటాలని సీఐ సూచించారు. ట్రాఫిక్ విధుల నిర్వహణతో పాటు నిత్యం కొన్ని మొక్కలు నాటాలని సంకల్పించినట్లు సీఐ చందర్ రాథోడ్ తెలిపారు. పర్యావరణం కాలుష్యం అవతల సందర్భంగా పరిరక్షణ కోసం వివిధ రకాల మొక్కలను నాటాలని సీఐ ప్రజలను కోరారు. ప్రతీ ఉద్యోగి, వ్యక్తి నిత్యజీవితంలో కొనసాగించే విధులతో పాటు మొక్కలు నాటాలని సంకల్పం తీసుకొని చర్యలు చేపట్టాలని ఆయన యువతను, ఉద్యోగులను, ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ మొక్కలు నాటడంపై పలువురు వర్షం వ్యక్తం చేశారు.



# చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య



**రామారెడ్డి -నవభూమి:** తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% మండల కేంద్రానికి చెందిన లింగాల బాలకృష్ణ గౌడ్ (36) మధ్యాహ్నం గ్రామ శివారులోని పటేల్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుకున్నట్లు పి ఎస్ ఐ నవీన్ చంద్ర తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ..



**భీంగల్ -నవభూమి:** ఈ ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలని భీంగల్ మెడికల్ ఆఫీసర్ అజయ్ పవర్ సూచించారు. ఈరోజు భీంగల్ పట్టణంలో మార్కెట్లో కూర్చొని కూరగాయ కొట్టు వ్యాపారులకు, పండ్ల వ్యాపారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. తీవ్ర ఎండలు ఉన్నందున ఎండలో తిరగడం వల్ల బాడీ సహకరించకపోవడం అట్లాంటి ఇబ్బందులు ఉంటాయని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఒక లీటర్ నీటిలో కలిపి త్రాగాలని వ్యాపారులకు వివరించారు. ఎండాకాలంలో వడదెబ్బ సోకే అవకాశం ఉందని, వడదెబ్బకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. అత్యవసర పని ఉంటే తప్ప ఎండలో ఎక్కువగా తిరగవద్దని ప్రజలకు సూచించారు.

# మేకలమండి కొరకు స్థల పరిశీలన ..

**కంఠేశ్వర్ -నవభూమి:** మేకల మండి కొరకు స్థలం అవసరం ఉన్నందున నిజామాబాద్ నుడా చైర్మన్ కేశవేణు, సంబంధిత శాఖ అధికారులు కలిసి శనివారం స్థల పరిశీలన చేశారు. స్థానిక కసబ్ గల్లీ వాసుల యొక్క హైమది మార్కెట్ లో గల మేకల మండి, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నందుకు గాను వారికి వేరే స్థలం ఇవ్వాలని వారు కోరారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశానుసారం నుడా ఛైర్మెన్ కేశ వేణు, ఇన్చార్జ్ ఆర్డీవో వంతి, మున్సిపల్ ఆఫీసర్స్ స్థానిక ఎమ్మార్వో బాలరాజ్ లతో స్థల పరిశీలన చేశారు. వారి కుల పెద్దలతో ఈ స్థలం గురించి చర్చించారు.



# లయన్స్ సేవలను మరింత విస్తృతపర్చాలి




**కంఠేశ్వర్ -నవభూమి:** లయన్స్ సేవలను మరింత విస్తృతపర్చాలని లయన్స్ ఇంటర్నేషనల్ ఐదవ రీజియన్ చైర్మెన్ ఉదయ సూర్యభగవాన్ సూచించారు. ఆదివారం ఉదయం నిజామాబాదు నగరంలోని కపిల హెూటల్ కాన్ఫరెన్స్ హాల్ లో లయన్స్ క్లబ్ లో పీఎస్టీల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆర్సీ ఉదయ సూర్యభగవాన్ మాట్లాడుతూ.. ఆయా క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారితో పాటు ఇతర కార్యవర్గం అంకితభావంతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రొటీన్ కార్యక్రమాలకు భిన్నంగా ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. లయనిజంలో కొత్త సభ్యులను చేర్చడంతో పాటు నూతన క్లబ్ ల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం, జిల్లా కార్యదర్శులు డి.యాదగిరి, పి.లక్ష్మీనారాయణ,కరిపె రవీందర్, ఎం.శంకర్,ద్వారకాదాస్ అగర్వాల్,రీజియన్ కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు,జోన్ చైర్మెన్లు నరసింహరావు,భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**మాక్లూర్ -నవభూమి:** మండలంలోని లక్నపూర్ గ్రామంలో పశువైద్య, పశు సంవర్ధక ఆద్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను నిర్వహించినారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి కిరణ్ దేశ్ పాండే మాట్లడుతూ లక్నాపూర్ గ్రామంలో 224 పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేషమన్నారు. పశువుల పెంపకం దారులకు ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నివా టీకాలు వేయించాలనీ సూచించారు. రోగాల బారిన పడకుండా, పశువుల పునరుత్పత్తి సామర్థ్యం తగ్గకుండా ఉండి పశువులకు ఆరోగ్యంగా ఉంటామని, ఎండకాలంలో పశువుల నీడపట్టున ఉంచాలని, మేత కొరకు ప్రొద్దున తీసుకొని వెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎల్ఓ టి. వినిత, జేవిఓ కల్యాణి, విఏ మహమ్మద్ పాషా, గంగాధర్, శ్యామల, పుష్ప, మహేశ్వరి, సికిందర్ గోపాల మిత్ర బేగ్, పాడిరైతులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీని కలిసిన టిఎన్జీవోఎస్



**కంఠేశ్వర్ -నవభూమి:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీని టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో కలిశారు. టిఎన్జీవోస్ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి, ఉమ్మడి జిల్లాల ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సానుకూలంగా స్పందించిన షబ్బీర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి, పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆమె ఇచ్చినందుకు కృతజ్ఞతలు టీఎన్జీవో ఎస్ ఉమ్మడి జిల్లాలో ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల టీఎన్జీవో కోఆర్డినేటర్, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, టిఎన్జీవో ఇరు జిల్లాల జిల్లా కార్యదర్శులు నేతికుంట శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నీట్..



**వినాయక్‌నగర్, -నవభూమి:** నిజామాబాద్ జిల్లాలో ఆదివారం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) ప్రశాంతంగా నిర్వహించారు. పరీక్ష మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. మొత్తం 3,398 మందికి 3,298 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా.. వంద మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో నాలుగు, డిచ్‌పల్లి, బోధన్‌లో రెండు చొప్పున మొత్తం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేశారు. బందోబస్తు ఏర్పాట్లతోపాటు పరీక్షా కేంద్రాలను సీపీ సాయి చైతన్య పరిశీలించారు.ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు.. అనుమతించని అధికారులు బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఓ పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన ముగ్గురు విద్యార్థులను అధికారులు అనుమతించలేదు. నిబంధనల మేర కు సమయానికి విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు పంపిన అనంతరం గేట్లకు తాళం వేయించారు. కాగా, ఓ విద్యార్థిని, మరో ఇద్దరు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి రాగానే అక్కడ తాళాలు వేసి ఉండడం చూసి తమను లోనికి పంపాలంటూ అభ్యర్థించారు. అయినా అనుమతించే అవకాశం లేదని అధికారులు స్పష్టం చేయడంతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. సదరు విద్యార్థులకు పోలీసులు నచ్చజెప్పి తిప్పి పంపారు.

## జొన్న రైతుల ఆందోళన ..

**పెద్దకొడప్ గల్-నవభూమి:** పెద్దకొడప్ గల్ మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జొన్న కొనుగోలు కేంద్రంలో రైతులు ఆందోళన చేశారు. మండలంలోని వందల ఎకరాల్లో జొన్న సాగు చేసిన రైతులు గత 20 రోజుల ముందు ప్రారంభమైనా.. జొన్న కొనుగోలు సమయానికి తూకం వేసేందుకు సంచులు లేకపోవడంతో జొన్న కుప్పల వద్దనే రాత్రి పగలు పడిగాపులు కాయాల్సి వస్తుంది. ప్రభుత్వం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దళారులకు అందే సంచులు చిన్న సన్నకారు రైతులకు అందడం లేదని అన్నారు. జొన్నలు కాంటలు కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని దళారులు పెరిగిపోవడంతో దళారులకు ఇచ్చిన ప్రాధాన్యత రైతులకు ఇవ్వట్లేదని సహకార సంఘం చైర్మన్ చాంబర్ ముందు ఆందోళన చేశారు. మాకు సకాలంలో సంచులు అందించి జొన్నలు కొనుగోలు చేయాలని సహకార సంఘం చైర్మన్ తో వాగ్వాదానికి దిగారు. దీనితో సహకార సంఘం చైర్మన్ హనుమంత్ రెడ్డిని ప్రశ్నించగా.. సంచులు రాకపోవడంతో ఈ సమస్య తలెత్తుతుందని, ఎటువంటి దళారులకు కూడా సంచులను ఇవ్వటం లేదని, ఆన్లైన్లో పొందుపరిచిన వారికి మాత్రమే సంచులను ఇస్తున్నామని అన్నారు. పై అధికారులకు బార్దాన్ కావాలని, గత కొన్ని రోజులుగా కోరుతున్నా.. పై అధికారులు విడుదలవారీగా సంచులు ఇస్తున్నారని, ఇప్పటివరకు పెద్దకొడప్ గల్ సహకార సంఘానికి 1లక్ష 6000 వేళ్ళ బస్తాలు వచ్చాయని తెలిపారు. 70 వేల బస్తాలను తూకం వేసామని, తూకానికి వాతావరణం సహకరించక ఈ సమస్య తలెత్తుతుందని అన్నారు. సకాలంలో అందరి జొన్నలు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందొద్దని ఆయన అన్నారు.



## ఫిర్యాదులు వెంటనే పరిష్కరిస్తాము..



**జుక్కల్ -నవభూమి:** ప్రతివారానికి ఒకసారి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామని జుక్కల్ ఇంచార్జ్ తహసిల్దార్ హేమలత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవోతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జుక్కల్ మండలంలోని 30 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలను ప్రజావాణిలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన సమస్యలను పరిశీలించి ఎక్కడికక్కడే పరిష్కారిస్తామన్నారు. మా పరిధిలో లేని విషయాలను జిల్లా అధికారులకు సమాచారం అందిస్తామని ఆమె అన్నారు. అదేవిధంగా జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ రాము, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**కంఠేశ్వర్ :** నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రఘుపతి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మే 4వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ప్రభుత్వ ఆస్పత్రి మెయిన్ గేట్ బయట వైపు ఒక గుర్తు తెలియని వ్యక్తి(60-65)సం. ఎరుపు రంగు టీ షర్టు, బ్లూ కలర్ ప్యాంటు ధరించినాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని చుట్టుపక్కల వారు గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స కోసం తరలించినారు. ఆ వ్యక్తిని పరిశీలించిన డాకర్లు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఇతనికి సంబంచిన సమాచారం ఎవరికైనా తెలిసినచో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 871265971 నంబర్కు సంప్రదించాలన్నారు.

## ప్రతిపల్లెకు కరపత్రాలు అందజేత..

**కంఠేశ్వర్-నవభూమి:** పల్లె పల్లెకు కరపత్రం చేరే విధంగా నిజామాబాద్ బస్టాండ్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బస్సు బస్సుకి కరపత్రాలను పి ఓ డబ్ల్యు కార్యదర్శి సంధ్య ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపికలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో జరగబోయే అందాల పోటీలను రద్దు చేయాలని నిరంతరం కరపత్రాలు ప్రచారం నిరసనలు రేపటినుండి పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ పోటీల వల్ల బిజినెస్ చేసుకునే వారికి ఉపయోగపడతాయి తప్ప ప్రభుత్వానికి కానీ ప్రజలకు కానీ ఎలాంటి ఉపయోగాలు లేవని అన్నారు. ఈ పోటీల వల్ల మహిళల్ని కించపరిచినట్టుగా ఉంటాయి తప్ప ప్రయోజనాలు లేవు కాబట్టి రద్దు చేయమని మహిళా సంఘాలుగా కోరుతున్నాం. లేదంటే రేపటి నుంచి రాష్ట్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటాలు చేసి ఒత్తిడి తీసుకొచ్చి ఆపేంతవరకు పోరాటాలు నిర్వహిస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు అధ్యక్షురాలు గోదావరి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్, నాయకులు రాజు, పిడిఎస్ యు మైపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కమ్మర్ పల్లి -నవభూమి:** మండలంలోని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి పదవ తరగతి చదువుకున్న 2003-04 సంవత్సరం పూర్వ విద్యార్థులు అందరు కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మండల కేంద్రంలోని బంకిట్ హాల్ వేదికయ్యింది. రెండు దశాబ్దాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.తోటి మిత్రులను ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ, క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులమంతా ఒకచోట కలవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం అంతా కలిసి గ్రూప్ ఫోటోలు దిగి, సహపంక్తి భోజనాలు చేశారు.

## నీట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కమీషనర్



**కంఠేశ్వర్ -నవభూమి:** నిజామాబాదులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ మరియు గిరిరాజు ప్రభుత్వ కాలేజీ పీజీ బ్లాక్ లను పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య బందొబస్త్ ఏర్పాట్లు పరీక్ష కేంద్రాలను ఆదివారం సందర్శించి పరీక్ష సరళి పరిశీలించారు. ఈ సందర్బంగా పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమీషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ.. జిల్లాలో నీట్ పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకి ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకుండా చూడాలని, పోలీసు అధికారులకి సిబ్బందికి సూచించారు. అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జ్టేఎం. శ్రీనివాస్, పీజీ బ్లాక్ ఇంచార్జి డిప్యూటీ సి ఎస్. డాక్టర్ కె. రంజిత, టౌన్ 3 పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరిబాబు తదితరులు ఉన్నారు.

## 12,13న లక్ష్మీనరసింహ రథోత్సవాలు..

**మద్నూర్-నవభూమి:** ఈనెల 12, 13, రెండు రోజులపాటు నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ రథోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రంగురంగులతో శ్రీ లక్ష్మీనారాయణ రథోత్సవాలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 12, 13, రెండు రోజులపాటు రథోత్సవాలు జరగనున్నాయి. ఈనెల 12న రాత్రి పౌర్ణమి రోజున శ్రీ లక్ష్మీనారాయణ రథాన్ని ఊరేగింపు ఉంటుంది. ఆ తర్వాత ఈ నెల 13న సాయంత్రం రత జాతర రథం ఊరేగింపు ఉంటుంది. ఈ ఉత్సవాలను తిలకించడానికి వచ్చే భక్తులకు ప్రత్యేక ప్రసాదం అందిస్తారు. ఈనెల 13న ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదానంతో పాటు ఉదయం నుండి భారీ ఎత్తున కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. ఈ రథోత్సవ జాతరకు వేలాదిగా భక్తులు పాల్గొననున్నారు.

# మసీదులో సీసీ కెమెరా ఏర్పాటు..



**పెద్దకొడప్‌గల్–నవభూమి:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మసీదుల్లో మసీద్ కమిటీ తరపున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు ఎస్సై మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రోజురోజుకూ సీసీ కెమెరాల ప్రాధాన్యత పెరుగుతున్నది. గ్రామాల్లో నేరాల నియంత్రణ, ప్రజలకు భద్రత కల్పించేందుకు సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. ఇవి ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుతుండడంతో గ్రామీణ, పట్టణ ప్రజలు తమ నివాస ప్రాంతాల్లో బిగించుకునేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటించి ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నారు. అంతే కాకుండా నేర పరిశోధన వేగంగా పూర్తి చేసేందుకు పోలీసులకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతున్నాయి. గ్రామాల్లో అవసరాలకు అనుగుణంగా ప్రధాన వీధుల సంఖ్యను బట్టి ఏర్పాటు చేసుకునేలా పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. కేసుల విచారణలో ఈ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# రైల్వే ప్రైవేటీకరణను ఆపాలి..

**కంటేశ్వర్ –నవభూమి:** భారతీయ రైల్వే ప్రయివేటీకరణను ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైల్వే సూపర్డెంట్ కిశ్వర్ కుమార్ కిసమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం ప్లే కార్డులతో రైల్వే స్టేషన్ ముందు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ లు మాట్లాడుతూ.. రైల్వేలో కూడా కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, బోనసు, కార్మిక చట్టాలు అమలు చేయడం లేదు. అందువల్ల వీటి పరిష్కారం కోసం రైల్వే కార్మికులు సమ్మె చేయాల్సి పరిస్థితి ఏర్పడింది. కావున పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ వన్ అనుసరిస్తూ 2025 మే 21న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రైల్వేలోని అన్ని విభాగాల లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరూ పాల్గొంటారని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. రైల్వే ప్రయాణికులకు భద్రత పెంచాలని తెలిపారు. రైల్వే ఉద్యోగులకు సురక్షితమైన పని పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు. భారతీయ రైల్వే ప్రయివేటీకరణను ఆపాలని, ప్యాసింజర్ రైలు పెంచాలన్నారు. ఎక్స్ప్రెస్ రైల్లో పేపర్స్ క్లాసులు, జనరల్ కంపార్ట్మెంట్స్ పెంచాలని కోరారు. రైళ్లల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే విస్తరణ, భద్రత కోసం అవసరమైన నిధులు కేటాయించాలని అన్నారు. రైల్వే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులపై వేధింపులు అరికట్టాలని హెచ్చరించారు. కనీస వేతనంనెలకు రూ.26,000/–లు చెల్లించాలి. కనీస పెన్షన్ రూ? 10000/– ఇవ్వాలి. ఎన్.పి.ఎస్ %ఽ% యుపిఎస్ లను రద్దు చేయాలని తెలిపారు. పాత పెన్షన్ విదానాన్ని పునరుద్ధరించాలని అన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంప్





**పెద్దకొడప్ గల్:–నవభూమి:** మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ఎంఈఓ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 రోజులపాటు మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉదయం 8 గంటల నుండి 11:40 వరకు ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్యాంపులో స్పోకెన్ ఇంగ్లీష్, కరాటే, యోగాలను ఉచితంగా 13 ఏళ్లలోపు బాల బాలికలకు శిక్షణ అందించబడుతుందని తెలిపారు. శిక్షణకు కోర్స్ డైరెక్టర్ గా ప్రధానోపాధ్యాయురాలు కమల, శిక్షకులుగా శివప్రసాద్, సాయిలు వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. కావున ఇట్టి వేసవి శిక్షణకు మండలంలోని ఏ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులైన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కమల, కిషోర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వేలను ప్రయివేటు పరం చేయొద్దు..



**డిచ్ పల్లి–నవభూమి:** భారతీయ రైల్వేలను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు పరం చేసి, ప్రజలపై భారాలు మోపొద్దని, రైల్వేలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 20న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పోరాడుతామని కార్మికులు, ప్రజలు హెచ్చరించారు. సోమవారం డిచ్ పల్లి రైల్వే స్టేషన్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లెకార్డులతో నిరసన చేపట్టి, స్టేషన్ మేనేజర్ గంగరాజు కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ.. రైల్వేలతో సహా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయరాదన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైల్వేలలో మహిళలకు రక్షణ కల్పించి, సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, రైల్వే ప్రయాణికులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మహిళ మృతి



**కంఠేశ్వర్ –నవభూమి:** నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ మృతి చెందినట్లు ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రఘుపతి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మే 3వ తేదీన ఉదయం 05.30 గంటలకు గాంధీ చౌక్ లోని కచ్చిగా మజీద్ గేట్ వద్ద ఒక గుర్తు తెలియని మహిళ వయస్సు అందజ వయసు 60– 65 , ఎరుపు రంగు జాకెట్టు, గోధుమ రంగు చీర ధరించింది. అపస్మారక స్థితిలో ఉన్నందున అంబులెన్స్ ద్వారా గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స గురించి తరలించినారు. ఆమెను పరిశీలించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందిదని నిర్ధారించారు. ఈమె వాలకం బట్టి భిక్షాటన చేసుకునే మహిళగా కనపడుతున్నది. ఈమెకు సంబంచిన సమాచారం ఎవరికైనా తెలిసినచో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో 8712659714 నంబర్కు సంప్రదించాలన్నారు.

# 7న సిర్పూర్‌లో రైతులకు అవగాహన సదస్సు



**మోపాల్ –నవభూమి:** బుధవారం సిర్పూర్ గ్రామంలో రుద్రూర్ వ్యవసాయ పరిశోధన క్షేత్ర శాస్త్రవేత్తలతో సమావేశం ఉంటుంది. కావున సకాలంలో రైతులందరూ హాజరు కావాలని ఒక ప్రకటనలో ఏవో సౌమ్య, ఏఈఓ రంజిత్ తెలిపారు. అలాగే వ్యవసాయం ఉన్నతాధికారులు తెలియజేస్తూ వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో రైతులకు 11 అంకెల గల ఫార్మర్ ఐడిని అందజేయనున్నారు. ఇందుకోసం సోమవారం నుండి ఈనెల 31వ తేదీ వరకు కొనసాగుతుంది. దీనికోసం రైతులు తమ ఆధార్, పట్టా పాస్ పుస్తకం ఆధార్ లింక్ చేసిన మొబైల్ నెంబర్ తీసుకొని వ్యవసాయ విస్తారణ అధికారులును సంప్రదించాల్సి ఉంటుంది. ప్రతి రైతుకు 11 నంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ఫార్మర్ ఐడి ని అందజేయనున్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో ఏ రకమైన చట్టబద్ధత యాజమాన్య హక్కును కల్పించబోదని, ఇది కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాల ప్రామాణికంగా తీసుకొని రైతులకు ఫార్మర్ ఐడీ ని కేటాయించించబడుతుందని వారు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మార్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయనున్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ఉత్తర్వులను జారీ చేసింది. కాగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా రుణమాఫీ తదితర పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు ఎటువంటి సంబంధం లేదని వ్యవసాయ అధికారులు స్పష్టం చేశారు. కావున రైతులందరూ సహకరించాలని వ్యవసాయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పాక్ పౌరులను తమ దేశానికి పంపండి..

**కంఠేశ్వర్ –నవభూమి:** పహల్గాంలో హిందువులపైన జరిగిన ఉగ్రవాద దాడి తరువాత దేశంలో శాంతి భద్రతల దృష్ట్యా పాకిస్థాన్ పౌరులు తమ దేశానికి వెళ్లిపోవాలని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్యకి వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా అమలు చేసి, నిజామాబాదు జిల్లాలో పాకిస్థాన్ పౌరసత్వం ఉన్న వ్యక్తులను వెళ్లగొట్టాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. నిజామాబాదు జిల్లాలో పాకిస్తాన్ పౌరసత్వం, చెల్లుబాటు కానీ వీసాలతో నివసించే వారిని గుర్తించి వారిని బహిష్కరించాలని సీపీకి సూచించారు. గతంలో జిల్లాలో పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వ్యక్తులు పట్టుపడ్డ సందర్భాన్ని గుర్తు చేస్తూ.. అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేసి వారిని గుర్తించాలని తెలిపారు. నగర అంతర్గత శాంతి భద్రతలకు విఘుతాం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేసి, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘుతాం కలుగకుండా.. ఈ దేశ పౌరులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

